# జగనన్న సురక్షతో అర్హులందరికీ న్యాయం

- ఉత్సాహంగా గ్రామ సభలు
- లబ్ధిదారులలకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ

**మధురపూడి:** అర్హులందరికీ న్యాయం అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. కోరుకొండ మండలం కోటి, గాదరాడ గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. కోటిలో సర్పంచ్ దుర్గారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు మాట్లాడారు. పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా కనక రాజు, మాజీ కన్వీనర్ ఉల్లి బుజ్జిబాబు, పార్టీ కోకన్వీనర్ గణేశుల పోసి, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు, నాయకులు అరిబోలు చినబాబు, సూరిశెట్టి కుటుంబరావు, తహసీల్దార్ పాపారావు, ఎంపీడీఏ పీఎస్ నరేష్‌కుమార్, సర్పచులు వెంటపాటి దుర్గారావు, దూది కాంతారావు పాల్గొన్నారు.

**బిక్కవోలు:** పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ అందుబాటులోకి తీసుకువచ్చారని సర్పంచ్ సత్తి వీరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంకుదురు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ కొంకుదురు పీవీ, వైఎస్సార్ సీపీ జేఎస్‌సీ మండల కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, తహసీల్దార్ పోసిబాబు, ఈవోపీఆర్డీ భవాని పాల్గొన్నారు. ఊలపల్లిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ బండారు రమ్య, ఎంపీటీసీ సభ్యుడు బండారు శివ, ఎంపీడీవో జేఏర్శూన్సీ, డీటీ కృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.


కోటిలో సర్టిఫికెట్లు అందజేస్తున్న జక్కంపూడి విజయలక్ష్మి, నాయకులు


జగనన్న సురక్ష సర్వేలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, తదితరులు

**పెదపూడి:** జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇప్పటి వరకు ఆరు సచివాయాల్లో 3,604 ధ్రువపత్రాలు పంపిణీ చేసినట్టు ఎంపీడీఓ పి.విజయభాస్కర్ తెలిపారు. జి.మామిడాడ -3 సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. ఎంపీపీ కేతా తులసి, సర్పంచ్ లంక మున్ని, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు కర్రి శ్రీవెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మండ రాజారెడ్డి, సచివాలయ కార్యదర్శి యశ్వంత్, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

**రంగంపేట:** అర్హులందరికీ ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మర్రిపూడి సచివాలయం వద్ద సర్పంచ్ వేము మాధవి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ వేము మాధవి, ఉప సర్పంచ్ మేడిది చక్రం, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ వేము చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి బి.గౌరీశాంతి పాల్గొన్నారు.

**సీతానగరం:** సీతానగరంలో తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ, మునికూడలిలో ఎంపీడీవో కె.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామసభలు జరిగాయి. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసి చల్లమళ్ళ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ 2 సత్యం మదన్‌బాబు, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ శ్రీహరిబాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌బాబు, సర్పంచ్‌లు కోండ్రపు ముత్యాలు, ఆరుమిల్లి సత్యవతి పాల్గొన్నారు.

**గోకవరం:** రంపయర్రంపాలెం, పెంటపల్లి గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు హాజరయ్యారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, తహసీల్దార్ సుగుణ పాల్గొన్నారు.

**అనపర్తి:** ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్, రామవరం ఉపసర్పంచ్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. ఈ నెల 14, 18 తేదీల్లో మండలంలోని రామవరంలో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామంలో వలంటీర్లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కృష్ణారెడ్డి శుక్రవారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యురాలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గొలుగూరి గోవిందరెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి నల్లమిల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



## శాకంబరీ నమోస్తుతే..

**గోకవరం:** స్థానిక వీరభద్రునిగద్దెలో కొలువైన కనకదుర్గమ్మ వారు శుక్రవారం శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్య వైశ్య సంఘం మహిళలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.


శాకంబరిగా ఓనువులమ్మ, కనకదుర్గమ్మ

**రాజమహేంద్రవరం రూరల్:** తొర్రేడులో కొలువైన ఓనువులమ్మ తల్లి శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆషాఢమాసం శుక్రవారం కావడంతో అమ్మవారిని పలు రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అలంకరించారు. ఇలా చేయడం వల్ల పంటలు సుభిక్షంగా పండుతాయని ప్రజల నమ్మకం. ఆలయ అర్చకుడు సదాశివ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేగుళ్లమ్మ జాతర ప్రారంభం

**గోకవరం:** గుమ్మళ్లదొడ్డి గ్రామ దేవత వేగుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. తొలుత మహిళలంతా ఆలయంలో అమ్మవారి వద్ద బోనాలకు ప్రత్యేక పూజలు చేశారు.

## పొలాలకు నష్టం కలగకుండా చర్యలు

**సీతానగరం:** కోరుకొండ, సీతానగరం మండలాల రైతుల పంట పొలాలకు ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రవరం ఆర్డీవో చైత్ర వర్షిణి తెలిపారు. మిర్తిపాడు - బొబ్బిల్లంక మధ్య బురద కాలువపై ఉన్న హైకల్వర్టును శుక్రవారం జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎస్.మాధవరావుతో కలిసి ఆమె పరిశీలించారు. ముంపు సమస్యపై రైతులతో మాట్లాడారు.

## నేడు వైఎస్సార్ జయంతి

**అనపర్తి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం అనపర్తిలో నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు కెనాల్ రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఇతర ముఖ్య నేతలు నివాళులర్పిస్తారని తెలిపారు.

## ఎన్ఐసీ వలంటీర్లకు అభినందన

**రాజానగరం:** విద్యార్థులు జాతీయ శిబిరాల్లో పాల్గొనడం వలన విజ్ఞానంతో పాటు మానసికోల్లాసం లభిస్తుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. యూనివర్సిటీ నుంచి నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎన్ఐసీ)కు హాజరైన తిరిగి వచ్చిన 10 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం వీసీని కలుసుకున్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య

**సీతానగరం:** చినకొండేపూడికి చెందిన కోసూరి సత్యనారాయణ రాజు (45) పదేళ్లుగా చర్మవ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్ని మందులు వాడినా తగ్గడం లేదనే మనస్తాపంతో శుక్రవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి నారాయణ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చాగల్నాడు కాలువను పునరుద్ధరిస్తాం

**రంగంపేట:** పెదరాయవరం-మర్రిపూడి గ్రామాల మధ్య గండేపల్లి మండలం నాయకంపల్లి వద్ద పూడ్చివేతకు గురైన చాగల్నాడు కాలువను పునరుద్ధరిస్తామని పెద్దాపురం ఆర్డీఓ సీతారామరావు రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన ట్రైనీ కలెక్టర్ ప్రకాష్ జైన్‌తో కలసి పూడ్చివేసిన చాగల్నాడు పంట కాలువను పరిశీలించారు. ఈ కాలువను అర కిలోమీటర్ పొడవున పూడ్చివేయడం వల్ల ఐదు గ్రామాలకు చెందిన ఆరు వేల ఎకరాలకు నీరు అందదని చాగల్నాడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆనందబాబు ఆర్డీఓ సీతారామారావుకు వివరించారు.

## నేడు రక్తదాన శిబిరం

**మధురపూడి:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని కోరుకొండలోని ఆదిత్య ఫంక్షన్ హాలులో శనివారం ఉదయం 11.30 గంటల నుంచి మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు అడపా కనకరాజు, గణేశుల పోసి తెలిపారు. జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పశ్చిమగానుగూడెంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష

**రంగంపేట:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా ఒకరికి ఫైన్, మరొకరికి జైలు శిక్ష పడినట్లు ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. రంగంపేట మండలం బాలవరం గ్రామానికి చెందిన బేతాళ రామకృష్ణ గురువారం రాత్రి బాలవరం వైపు నుంచి ఎస్టీరాజాపురం వైపు లారీ డ్రైవ్ చేస్తూ వస్తుండగా అతనిని చెక్ చేయగా మద్యం సేవించినట్టు నిర్ధారణ అయ్యిందని, మండల కేంద్రమైన రంగంపేట మెయిన్ రోడ్డు సెంటర్‌లో వాహనాలు తనిఖీలో ద్విచక్రవాహనంపై వస్తున్న పెదరాయవరం గ్రామానికి చెందిన కొట్నాల కృష్ణమూర్తిని తనిఖీ చేయగా అతను కూడా మద్యం సేవించినట్టు నిర్ధారణ కావడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి శుక్రవారం పెద్దాపురం ఏజేఎఫ్‌సీ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి జి. బుల్లమ్మ బేతాళ రామకృష్ణకు రూ.10 వేలు జరిమానా, కొట్నాల కృష్ణమూర్తికి 15 రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం కొట్నాల కృష్ణమూర్తిని పెద్దాపురం సబ్ జైలుకు తరలించినట్టు ఎస్సై రామకృష్ణ చెప్పారు.

## నేడు మెగా వైద్య శిబిరం

**రాజానగరం:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజానగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ శిబిరంలో సుమారు 40 మంది వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గుండె వైద్యం, స్త్రీల వైద్యం, చిన్న పిల్లల వైద్యం, చర్మ వ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, నరాల బలహీనత, కిడ్నీ వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, ఛాతీ, ఊపిరితిత్తులు, కీళ్లు, ఎముకలు, కంటి, దంత వైద్యం మున్నగు వ్యాధులకు పరీక్షలు చేస్తారన్నారు.